ఎడిటర్ : రత్నం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్,జయశంకర్ భూపాలపల్లి, ములుగు, జనగాం
ఉమ్మడి వరంగల్ జిల్లా
శుక్రవారం, 13ఫిబ్రవరి, 2026

## నిరాహార దీక్షను జయప్రదం చేయండి

ఈనెల 17న ఇంద్ర పార్క్ వద్ద జరిగే నిరాహార దీక్షకు గీత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలి




## ఓట్ల లెక్కింపు ప్రక్రియను పకడ్బందీగా
# పూర్తిచేయాలి



**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**వరంగల్ ప్రతినిధి, 12 ఫిబ్రవరి,తరంగాలు:** ఈ నెల 13వ తేదీన నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను పకడ్బందీగా, పారదర్శకంగా పూర్తిచేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. గురువారం నర్సంపేట పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఏర్పాటు చేసిన నర్సంపేట మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా వార్డు వారీగా ఏర్పాటు చేసిన కౌంటింగ్ టేబుళ్లు, అభ్యర్థుల గ్యాలరీలు, స్ట్రాంగ్ రూమ్ భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరా పర్యవేక్షణ వంటి అంశాలను కలెక్టర్ సమీక్షించారు. కౌంటింగ్ సిబ్బంది, అభ్యర్థులు, వారి ఏజెంట్లు మరియు మీడియా ప్రతినిధులకు అవసరమైన కల్పించబడిన మౌలిక సదుపాయాలు పరిశీలించారు.అనుమతి ఉన్న వ్యక్తులను మాత్రమే కౌంటింగ్ కేంద్రాల్లోకి అనుమతించాలని ఆదేశించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. వాహనాల పార్కింగ్ విషయంలో ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కౌంటింగ్ శుక్రవారం ఉదయం 8 గంటలకు ప్రారంభం అవుతుందని, మొత్తం 6 రౌండ్లలో, 10 టేబుళ్ల ద్వారా కౌంటింగ్ ప్రక్రియ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ఎలాంటి అంతరాయం లేకుండా సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు.ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీఓ ఉమారాణి, మునిసిపల్ కమిషనర్ భాస్కర్, తహశీల్దార్ రవిచంద్రరెడ్డి, సిఐ సాయన్న, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాల
# దొంగలు అరెస్ట్



2

**సంగెం,ఫిబ్రవరి 12, తరంగాలు:** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధి తో పాటు హైదరాబాద్ నగరంలో ద్విచక్ర వాహనాల చోరీలకు పాల్పడుతున్న ఏడుగురు సభ్యుల ముఠాను సంగెం పోలీసులు గురువారం అరెస్టు చేసారు. పట్టుబడిన వారిలో నలుగురు మైనర్లును వున్నారు. ఈ ముఠా నుండి పోలీసులు సుమారు 15లక్షల విలువ గల 15 ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.పోలీసులు అరెస్టు చేసిన వారిలో నలుగురు మైనర్ నిందితులు కాగా, మరో ముగ్గురు నిందితులు దరాంగుల అంజీ, తండ్రి పేరు రవి, వయస్సు 21,హనుమకొండ, ఉర్సు సంతోష్, తండ్రిపేరు లింగయ్య, వయస్సు 27, జైదా రామకృష్ణ, తండ్రి పేరు రాజయ్య, వయస్సు 32,జమ్మికుంట, కరీంనగర్ జిల్లాకు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు.ఈ అరెస్టుకు సంబంధించి ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్

## కౌంటింగ్ కేంద్రం పరిసరాల్లో
# నిషేధాజ్ఞలు అమలు

**వరంగల్ ప్రతినిధి, 12 ఫిబ్రవరి,తరంగాలు:ద** బుధవారం జరిగిన మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి శుక్రవారం రోజున జనగామ, ఘన్పూర్, వర్ధన్నపేట, పరకాల, నర్సంపేట ప్రాంతాల్లో కౌంటింగ్ నిర్వహిస్తుండ డంతో

2




## సీఎంఆర్ రైసును మిల్లర్లు
# సకాలంలో ఇవ్వాలి

**హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.రవి**



2

**హనుమకొండ ప్రతినిధి, 12 ఫిబ్రవరి, తరంగాలు:** కస్టమ్ మిల్లింగ్ రైస్ ( సీఎంఆర్ )ను రైస్ మిల్లర్లు సకాలంలో ఎఫ్ సి ఐ కి అందజేయాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని అదనపు కలెక్టర్ చాంబర్ లో డిఫాల్ట్ రైస్ మిల్లర్లు, టాస్క్ ఫోర్స్ స్పెషల్ ఆఫీసర్లతో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా

## మామునూరు ఎయిర్పోర్ట్ ను
# అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించాలి

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు కోరిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య**



2

## మామునూరు ఎయిర్పోర్ట్ ను
# అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించాలి



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12,తరంగాలు :** తెలంగాణలో రెండో పెద్ద నగరమైన వరంగల్ కు సమీపంలో నిర్మించనున్న మామునూరు విమానాశ్రయాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించాలని పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడును ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మామునూరు విమానాశ్రయ నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియ పూర్తయినందున వెంటనే పనులు ప్రారంభించాలని కోరారు.ఢిల్లీ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుతో పార్లమెంట్లోని ఆయన ఛాంబర్లో సమావేశమయ్యారు. మామునూరు ఎయిర్పోర్ట్లో కార్గో సేవలతో పాటు మెయింటెనెన్స్, ఓవర్ హాల్ రిపేర్ (ఎంఓఆర్) సదుపాయాలు ఉండేలా చూడాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.జౌళి, ఇతర పరిశ్రమలతో వరంగల్ నగరం పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చెందుతోందని, వరంగల్కు దగ్గరలో రెండేళ్లకోకసారి ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర సమ్మక్క - సారలమ్మ జాతర మేడారంలో నిర్వహించడం వంటి ప్రాధాన్యతలను వివరించారు. మామునూరు ఎయిర్పోర్ట్ పనుల ప్రారంభానికి తీసుకోవాల్సిన చర్యలకు సంబంధించి ఎయిర్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులను అక్కడకు పంపిస్తానని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్, డాక్టర్ మల్లు రవి, సురేశ్ షెట్కార్ , రామసహాయం రఘురాంరెడ్డి, గడ్డం వంశీకృష్ణతో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## కౌంటింగ్ కేంద్రం పరిసరాల్లో
# నిషేధాజ్ఞలు అమలు

**మొదటి పేజీ తరువాయి** శాంతి భద్రత పరిరక్షణలో భాగంగా కౌంటింగ్ కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో బి.ఎన్.ఎస్. ఎస్ సి. ఆర్. పిసి 163 ప్రకారం ప్రజలు ఐదుగురు అంతకంటే ఎక్కువ మంది గుంపులు గా చేరడం నిషేధించడం జరిగింది. ఈ నిషేధం రేపు ఉదయం 6గంటల నుండి మరుసటి రోజు అనగా 14తారీఖు ఉదయం 6 గంటల వరకు అమలులో వుంటుందని. ఎవరైనా ఈ ఉత్తర్వులను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ హెచ్చరించారు.

## సీఎంఆర్ రైసును మిల్లర్లు
# సకాలంలో ఇవ్వాలి



**మొదటి పేజీ తరువాయి** అదనపు కలెక్టర్ ఎన్. రవి మాట్లాడుతూ డిఫాల్ట్ రైస్ మిల్లుల యజమానులు ప్రభుత్వానికి చెల్లించే పెనాల్టీలను త్వరగా చెల్లించాలన్నారు.ఈ సమావేశంలో టాస్క్ ఫోర్స్ స్పెషల్ ఆఫీసర్ ప్రభాకర్ రావు, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వాజిద్ అలీ, సివిల్ సప్లై కార్పొరేషన్ మేనేజర్ మహేందర్, విజిలెన్స్ సీఐ వసంత్ నాయక్, సివిల్ సప్లై డీటీలు, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాల
# దొంగలు అరెస్ట్

**మొదటి పేజీ తరువాయి**

వివరాలను వెల్లడిస్తూ, పట్టుబడిన ఒకే సామాజిక వర్గానికి చెందిన వారు కావడంతో పాటు ఒకే ప్రాంతంలో నివాసం వుండటంతో, తరుచుగా కలుసుకునేవారు. దీనితో వీరి మధ్య స్నేహం కుదరటంతో నిందితులందరు వారికి వచ్చే అదాయంతో మద్యం సేవిస్తూ జల్సాలు చేసేవారు. దీనితో వారి అదాయం వారి జల్సాలకు సరిపోకపోవడంతో సులభంగా డబ్బు నంపాదించాలనుకున్నారు. ఇందుకోసం ఈ ముఠా పార్కుచేసి వున్న ద్విచక్ర వాహనాలను చోరీ చేసి వాటిని విక్రయించడం ద్వారా వచ్చే డబ్బుతో జల్సాలు చేయాలని అనుకున్నారు. దీనితో నిందితులందరు ఓ ముఠా ఏర్పడి వరంగల్ కమిషనరేట్ పరిధిలో పాటు, హైదరాబాద్ నగరంలో తాళం వేసి వున్న ద్విచక్ర వాహనాలను చోరీ చేసి హన్మకొండ పద్మాక్షమ్మ గుట్ట ప్రాంతంలో రహస్యంగా భద్ర పర్చేవారు. ఈ తరహాలో నిందితులు మొత్తం 15 చోరీలకు పాల్పడగా ఇందులో సుబేదారి పోలీస్ స్టేషన్ పరిధిలో ఐదు చోరీలకు పాల్పడగా,నంగెం,హనన్వర్తి, మిల్స్కాలనీ పోలీస్ స్టేషన్ల పరిధిలో రెండు చొప్పున ఆరు చోరీలకు పాల్పడగా ,హన్మకొండ ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఒకటి చొప్పున, హైదరాబాద్ మడిపల్లి



పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు ద్విచక్ర వాహనాలను నిందితులు చోరీ చేసారు.ఈ నెల ఒకటవ తారీకున సంగెం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆశాలపల్లి గ్రామంలో ఒక ద్విచక్ర వాహనాన్ని నిందితులు చోరీ చేయడంతో, ఈ చోరీపై వాహన యజమాని సంగెం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు, అధికారుల ఆదేశాలతో ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు, దర్యాప్తు చేపట్టగా పోలీసులకు అందుబాటులో వున్న టెక్నాలజీని వినియోగించుకొని నిందితులను గుర్తించిన పోలీసులు, ఈ రోజు ఉదయం గవిచర్ల గ్రామ గుండు సమ్మయ్య ఆలయం వద్ద ఎస్.ఐ వంశీ కృష్ణ అధ్వర్యంలో పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా చోరీ చేసిన రెండు వాహనాలపై ఆరుగురు నిందితులు ప్రయాణిస్తూండగా అనుమానంతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకోని విచారించగా నిందితులు పాల్పడిన చోరీలను పోలీసుల ఎదుట అంగీకరించారు. నిందితులు ఇచ్చిన సమాచారంతో పద్మాక్షి గుట్ట ప్రాంతంలో రహస్యంగా భద్రపర్చిన మిగితా ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను పట్టుకొని చోరికి గురైన ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకోవడంలో ప్రతిభ కబరిచిన మామునూరు ఏసిపి వెంకట్, పర్వతగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజగోపాల్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ రాఘవేందర్, సంగెం ఎస్.ఐ వంశీ కృష్ణ, ఏఏఓ సల్మాన్ పాషా, సంగెం హెడ్ కానిస్టేబుల్ సంతోష్, బాబు, కానిస్టేబుళ్ళు శ్రవణ్, యాకూబ్ పాషా, నవీన్, కార్తీక్ లను డిసిపి అభినందించారు.

# ఓట్ల లెక్కింపుకు ఏర్పాట్లు పూర్తి

**హనుమకొండ ప్రతినిధి, 12 ఫిబ్రవరి,తరంగాలు:** పరకాల మున్సిపాలిటీ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ గురువారం తెలిపారు.శుక్రవారం ఉదయం 8 గంటలకు పరకాల లోని గణపతి డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన కౌంటింగ్ కేంద్రం వద్ద ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ఓట్ల లెక్కింపు నకు 7 టేబుల్స్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముందుగా పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కిస్తారు. మొత్తం పరకాల మున్సిపాలిటీ పరిధిలో 34 మంది పోస్టల్ బ్యాలెట్లు వినియోగించుకున్నారని పేర్కొన్నారు. స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరిచిన బ్యాలెట్ బాక్స్ లను కౌంటింగ్ కేంద్రంలో రౌండ్ల వారిగా ఓట్ల లెక్కింపును చేపడతారు. మొదటి రౌండ్లో 7 వార్డుల ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని, ఇందులో 1, 15, 12, 6, 9, 17, 4 వార్డుల ఓట్లను లెక్కిస్తారు. రెండో రౌండ్లో 2, 16, 13,7,10, 19,5 వార్డుల




ఓట్లను, మూడవ రౌండ్ లో 3, 22,14,8,11, 20,18 వార్డుల ఓట్లను, నాలుగవ రౌండ్ లో 21 వార్డుకు సంబంధించిన ఓట్లను కౌంటింగ్ చేస్తారు. ప్రతి రెండు గంటలకు ఒక రౌండ్ కౌంటింగ్ పూర్తి చేసేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మొత్తం 22 వార్డుల ఓట్ల లెక్కింపు ప్రక్రియ పూర్తి చేసి ఫలితాలు వచ్చే విధంగా ఏర్పాట్లు చేసామని పేర్కొన్నారు. ఇందుకు ఎనిమిది మంది కౌంటింగ్ సూపర్వైజర్లు, 18 మంది కౌంటింగ్ అసిస్టెంట్లు కౌంటింగ్ ప్రక్రియలో పాల్గొంటారని తెలిపారు. రిటర్నింగ్ అధికారి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, మైక్రో అబ్జర్వర్లు పరిశీలనలో ప్రతి రౌండ్ వారీగా ఓట్ల లెక్కింపు జరుగుతుందన్నారు. జిల్లా అదనపు కలెక్టర్, ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్, తహసిల్దార్ కౌంటింగ్ ప్రక్రియను పర్యవేక్షణ చేస్తారని పేర్కొన్నారు. పరకాల ఏసిపి ఆధ్వర్యంలో సుమారుగా 127 మంది పోలీసులు ఓట్ల లెక్కింపు సందర్భంగా బందోబస్తులో పాల్గొంటారని తెలిపారు. పరకాల మున్సిపాలిటీకి సంబంధించిన ఓట్ల లెక్కింపునకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ వెల్లడించారు.

## మృతుని కుటుంబానికి
# బాల్యమిత్రుల ఆర్థిక సహాయం



**సంగెం, ఫిబ్రవరి 12 ,తరంగాలు :** మండలంలోని చింతలపల్లి గ్రామానికి చెందిన దుద్దే శ్రీధర్ గౌడ్ అకాల మరణం పట్ల అతని బాల్య స్నేహితులు 1993-94 పదవతరగతి మిత్రులు ఘన నివాళులు అర్పించారు. పది రోజుల క్రితం మృతిచెందిన శ్రీధర్ దశదిన కర్మ కార్యక్రమం సందర్భంగా జడ్పీఎస్ఎస్ సంగెం పాఠశాలలో విద్యనభ్యసించిన మిత్రులందరూ గురువారం ఒక్కటై కార్యక్రమానికి హాజరయ్యారు. మృతునికి భార్య ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, అతని కుటుంబానికి అండగా నిలవాలనే ఉద్దేశంతో 1993-94 బ్యాచ్ మిత్రులు కలిసి ?75,550 డెబ్బైఐదువేల,ఐదువందల యాభై రూపాయలను శ్రీధర్ కుటుంబం పేరుపై ఫిక్స్ డిపాజిట్ చేసి అందజేశారు. ఈ ఆర్థిక సహాయం మిత్రబృందం ఐక్యతకు, ఆత్మీయతకు ప్రతీకగా నిలిచింది. కార్యక్రమానికి హాజరైన మిత్రులు శ్రీధర్‌తో గడిపిన బాల్యస్మృతులను గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. చిన్ననాటి అనుబంధాలు మరోసారి అందరినీ ఒక కుటుంబంలా కలిపాయి. మిత్రులు ఎప్పటికీ ఐక్యంగా ఉండి, తమలో ఎవరికైనా కష్టకాలం వస్తే అండగా నిలుస్తామని భరోసా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ కుటుంబ సభ్యులు మిత్రులు అందించిన ఆర్థిక సహాయం, మానసిక బలానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ముప్పై రెండు సంవత్సరాల తరువాత కూడా బాల్యమిత్రులు ఒకటిగా నిలబడి స్నేహబంధం గొప్పతనాన్ని చాటిచెప్పడం సమాజానికి ఆదర్శంగా నిలుస్తోంది. ఆపత్కాల సమయంలో తోడు నిలిచే స్నేహమే నిజమైన స్నేహమని నిరూపించారని గ్రామస్తులందరూ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొమ్మగాని పావని యుగంధర్, స్నేహితులు భాగ్యలక్ష్మి,పద్మ,ఓదెమ్మ, గాయపు రాజు రెడ్డి, రాయపురం సాంబయ్య, పోశాల సదానందం,రాగిరి రవీందర్, దుద్దే మురళి, బండెల రమేష్ బాబు,బూడిద మహేందర్, కోంద్ర శ్రీనివాస్,బండి రంజిత్, గట్ల రవి, తీగారపు రాజ్ కుమార్,నరసింహస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు అంగన్వాడి నూతన
# మండల కమిటీఎన్నిక



**జఫర్గడ్ ప్రతినిధి, ఫిబ్రవరి 12,(తరంగాలు):** సిఐటియు అంగన్వాడి ప్రాజెక్టు నూతన మండల కమిటీ ఎన్నిక. ఈ సమావేశానికి సిఐటియు జిల్లా అంగన్వాడి ప్రాజెక్టు అధ్యక్షురాలు మచ్చ శారద పాల్గొని మాట్లాడుతూ సిఐటియు ద్వారానే మన సమస్యలు పరిష్కారం అవుతాయని అంగన్వాడి వారి హక్కుల కోసం ఉద్యోగ భద్రత కోసం అనేక పోరాటాలు నిర్వహించిందని భవిష్యత్తులో మనకి అండగా ఉంటుందని అందుకే మనమందరం సిఐటియు సంఘంలో ఉండాలని మిగతా వారిని చేర్పించాలని కోరారు. నూతన మండల కమిటీ ప్రాజెక్టు నూతన కమిటీ అధ్యక్షురాలు ఎన్ సరస్వతి. ప్రధాన కార్యదర్శి మంద పూరి రాణి మండల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి బి రజిని అధ్యక్షులు టి రాజేశ్వరి సెక్టర్ లీడర్స్ ఎండి జరీనా బేగం రేణుక మంజుల ఈ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## సిద్ధార్థ కళాశాలలో విద్యార్థుల సాంకేతిక ప్రతిభకు వేదికగా
# నేషనల్ టెక్ సింపోజియం





**ఖమ్మం జిల్లా బ్యూరో తరంగాలు :** సిద్ధార్థ కళాశాలలో జరిగిన నేషనల్ లెవెల్ టెక్నికల్ సింపోజియంలో ముఖ్య అతిథిగా హాజరైన ఏ. ప్రదీప్ రెడ్డి, టాస్క్ ప్రోగ్రామ్ మేనేజర్, మాట్లాడుతూ, "ఇలాంటి సింపోజియాలు విద్యార్థుల సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించడంలో, నూతన ఆలోచనలు సృజనాత్మకతను ప్రేరేపించడంలో చాలా ముఖ్యమైనవి. ఇక్కడ జరిగిన పేపర్ ప్రెజెంటేషన్స్, టెక్నికల్ క్విజ్‌లు లైవ్ ప్రాజెక్ట్ ప్రదర్శనలు యువతలో ఆవిష్కరణాత్మకతను ప్రేరేపిస్తాయి," అని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శేఖర్ బాబు మాట్లాడుతూ, విద్యార్థుల అభివృద్ధిలో అకడమిక్స్‌తో పాటు నైపుణ్యాల అభివృద్ధికి కూడా సమాన ప్రాముఖ్యత ఉందని వెల్లడించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో కేవలం పాఠ్యపుస్తకాల జ్ఞానం మాత్రమే కాకుండా, ప్రాక్టికల్ నైపుణ్యాలు, కమ్యూనికేషన్ స్కిల్స్, సాంకేతిక పరిజ్ఞానం కూడా విద్యార్థుల భవిష్యత్తు విజయానికి కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. మన టెక్నికల్ ఫెస్టివల్ కోసం రూపొందించిన ఆహ్వాన లెటర్ చాలా ఇన్నోవేటివ్‌గా తయారుచేశారాని, ఈ సృజనాత్మకత విద్యార్థుల ప్రతిభను ప్రదర్శించడంలో మరియు కళాశాల ప్రతిష్ఠను పెంపొందించడంలో చాలా ముఖ్యంగా ఉంటుంది," అని కళాశాల డైరెక్టర్ జీ భగవత్ తెలిపారు. కళాశాల సెక్రెటరీ డాక్టర్ డి. ప్రదీప్ కుమార్ గెలుపొందిన విద్యార్థులు నిర్వాహకులను అభినందించారు. కళాశాలలో జరుగుతున్న అన్ని కార్యక్రమాల్లో పాల్గొని విజయం సాధించిన ప్రతి విద్యార్థి, కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నిర్వాహకులను ప్రశంశించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ సింపోజియం కన్వీనర్స్ డాక్టర్ కృష్ణార్జున రావ్, ప్రొఫెసర్ శంకర్, హెచ్ఓడీస్, ఫాకల్టీ మెంబర్స్, వివిధ కళాశాలల స్టూడెంట్స్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కార్మిక కర్షక ప్రజావ్యతిరేక విధానాలను
# అవలంబిస్తున్న మోడీ ప్రభుత్వం



**జఫర్గడ్ ప్రతినిధి, ఫిబ్రవరి 12,(తరంగాలు):** దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చి నిరసన తెలిపారు. ముఖ్యఅతిథిగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మండల కార్యదర్శి జువారి.రమేష్ పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం అంబెద్కర్ రాజ్యాంగంశీ పట్ల ఎలాంటి ప్రేమ లేకుండా కార్మిక కర్షక ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని ఆయన ఆరోపించారు 39 కార్మిక చట్టాలను 4 కోడ్లు విభజించి బలవంతంగా అమలుపరుస్తున్న పరిస్థితి ఉందని ఈ కోడ్ల మూలంగా కార్మికులకు సంఘం పెట్టుకునే హక్కు లేకుండా పోయిందని ఆ మూలంగా యావత్ కార్మిక వర్గానికి నష్టం కలగడంతో పాటు ఇది యజమాన్యాలకు అనుకూలంగా ఉందని ఆయన అన్నారు దాంతో పాటు మాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చి వి బి జి రాంజీగా నామకరణం చేసి అమలు బలవంతంగా అమల్లోకి తీసుకు వచ్చిందని ఆయన దుయ్యబట్టారు ఇంతకుముందు ఉపాధి పథకానికి 90 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వమే భరించే రాష్ట్ర ప్రభుత్వం 10% కానీ 60 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వం 40% నిధులు రాష్ట్ర ప్రభుత్వమని కొత్త నిబంధనలు తీసుకువచ్చి రెండుపూటల మస్టర్లు అని అట్టడుగు పేదలు పనిచేసుకుంటున్న పథకానికి ఇన్ని రూల్స్ పెట్టడమేమిటి అని ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేశారు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తో విదేశీ విత్తన ఒప్పందం చేసుకోవడం వెనుక ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు విదేశీ విత్తనాలు మక్కా సోయాబీన్ గోధుమలు తదితర అనేక విత్తనాలు మన దేశంలో సాగు చేయాలని ఈ ఒప్పందం చేసుకున్నారు దేశీయ విత్తన కమిటీలు ఎటు పోవాలి మనదేశంలో ఉన్న రైతులు ఎటు పోవాలి కాలంలో ఈ విత్తన ఒప్పంద మూలంగా రైతుల మెడకు ఉరితాడు తప్పదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు కార్మికులకు కనీస వేతనం లేదు పిఎఫ్ ఈఎస్ఐ ఇన్సూరెన్స్ ఎనిమిది గంటల పని దినం కనీస వేతనం 26,000 ఇలాంటి సౌకర్యాలు ఏమి లేవని కానీ ఆదా నీ అంబానీలకు వేల లక్షల కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం కూచికతగా ఉండి వారికి రుణాలు ఇప్పిస్తుందని మండిపడ్డారు వెంటనే ప్రజా వ్యతిరేక చట్టాలను కార్మిక కర్షక రైతువ్యతిరేక విధానాలను విడనాడాలని ఆయన డిమాండ్ చేశారు ఈ సమ్మెతోనే కాదు భవిష్యత్తులో అనేక రకమైన పోరాటాలు కేంద్ర ప్రభుత్వంపై ఆయన కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వడ్లకొండ సుధాకర్, వేల్పుల పెద్దరాములు,చిలువేరు ఎల్లయ్య ,డి హెచ్ పి యస్ జిల్లా అధ్యక్షులు కలకోట ప్రభాకర్,రవి, ఆటో యూనియన్ నాయకులు వెంకన్న,యకన్న,ఎండీ చంద్ పాషా, రాజు, ఎంపెల్లి అశోక్,ఎండీ అఫ్జల్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# నిరాహార దీక్షను జయప్రదం చేయండి

**కల్లుగీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సర్కారు పై సమరభేరి ఈనెల 17న ఇంద్ర పార్క్ వద్ద జరిగే నిరాహార దీక్షకు గీత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలి తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మెరుగు వీరస్వామి**





**వర్ధన్నపేట ప్రతినిధి, ఫిబ్రవరి 12,తరంగాలు:** కల్లుగీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 17న ఇంద్ర పార్క్ వద్ద జరిగే నిరాహార దీక్షకు గీత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మెరుగు వీరస్వామి పిలుపునిచ్చారు.గురువారం వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామ ఆకేరు వాగు వద్ద ఉన్న తాటివనంలో రాష్ట్ర అధ్యక్షులు ఎం.వి రమణ ఆదేశాల మేరకు కె.జి.కె.ఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రానున్న ఆర్థిక బడ్జెట్ లో గీత కార్మికుల సంక్షేమానికి 5000 కోట్లు కెటించాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీ మేరకు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 17వ తేదీన 10 గంటలకు ఇందిరాపార్క్ వద్ద కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యవర్గం నిరాహారదీక్ష కు కల్లు గీత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని గౌడ్స్ ఐక్యతను నిరూపించాలని కోరారు. గీత కార్మికులకు పది లక్షలు ఎక్స్ గ్రేషియా జీవో తక్షణమే విడుదల చేయడం తో పాటు పెండింగ్ లో ఉన్న ఎక్స్ గ్రేషియా వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.కల్లు గీత కార్మికుల సమస్యల పై ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జనగాం యాకయ్య గౌడ్,ప్రధాన కార్యదర్శి సట్ల సూరయ్య,కమిటీ డైరెక్టర్స్ కొమ్మటి కుమారస్వామి, బూర సంపత్ గౌడ్,సట్ల నర్సింహులు,మెరుగు రాజారాం, మండల సమ్మయ్య,మడ్డి రాజయ్య గౌడ్,సమ్మెట సమ్మయ్య,బాలగొని రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్ లు రద్దు చేసే వరకు ఉద్యమిద్దాం





**హనుమకొండ ప్రతినిధి, 12 ఫిబ్రవరి,తరంగాలు:** లేబర్ కోడ్ లు రద్దు చేసే వరకు ఉద్యమిద్దామని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ పిలుపునిచ్చారు.భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయం బాలసముద్రం నుంచి అంబేద్కర్ జంక్షన్ వరకు బీఆర్ఎస్ అనుబంధ కార్మిక సంఘాలతో కలిసి ఉద్యోగ కార్మిక హక్కుల సాధనలో భాగంగా జాతీయ సార్వత్రిక సమ్మె సందర్భంగా గురువారం రోజున బైక్, ఆటో ర్యాలీ నిర్వహించారు.

అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి కార్మికుల హక్కుల విషయమై వినతిపత్రాన్ని అందజేశారుఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ పెట్టుబడిదారుల లాభం కార్మికుడి కష్టంతో వస్తుందని, సంపన్నుల సంపద కార్మికుడి చెమట చుక్కతో పెరుగుతుందని అన్నారుశ్రమ చేయడమే తెలిసిన కార్మికుడి కష్టాలు ఎక్కువ అని, నిత్యం పరిశ్రమించే కార్మికుడికి వేతనాలు తక్కువ ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.శ్రమ, స్వేదం తెలిసిన కార్మికులకు నేడు హక్కులు దక్కుడం లేదని, అనునిత్యం పనిలో పోరాడినా ప్రతిఫలాలు ఉండడం లేదని విమర్శించారు.యాజమాన్యాల ఆర్థిక పురోగతి, శ్రామికుల అధోగతి పాలు అవుతున్నారని అన్నారు.అభివృద్ధి ఫలాలు కొందరికి దక్కుతున్నాయని, ఆకలి కేకలే శ్రమించే శ్రామికులకు మిగులుతున్నాయని అన్నారు.కార్మికుడి శ్రమకు సెలవు లేదని, ఆ శ్రమ లేనిదే సంపద, విజయం లేదని తెలిపారు.అందుకే కార్మికులారా ఏకం అవుదామని పిలుపునిచ్చారు. హక్కుల కోసం ఉద్యమిద్దామని, కుట్రలతో తొలగించిన హక్కులను... కొట్లాడి సాధించుకుందామని అన్నారు.పోరాడిదే పోయేది మనల్ని బానిసలుగా మార్చే చట్టాలనే సంకెళ్లు... ఐక్యంగా నిలబడదామని, కార్మిక శక్తిని చాటుదామని అన్నారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు.నూతన కార్మిక చట్టాల కారణంగా కార్మికులు వారి కనీస హక్కులను కోల్పోతున్నారని అన్నారు.పనికి తగ్గ వేతనం, సెలవులు, నిరసన తెలిపే హక్కులు ప్రశ్నార్థకంగా మారుతున్నాయని వివరించారు.మేనేజ్మెంట్ వారి పరిశ్రమలో పని చేసే ఉద్యోగిని హైర్ అండ్ ఫైర్ విధానంలో తీసుకొనే అవకాశం ఉందని తెలిపారు.కార్మికులు సంఘాలు ఏర్పాటు చేసుకోవడం హక్కుల సాధనకు ఉద్యమిస్తే వారిని తొలగించే ప్రమాదంలో ఉద్యోగులు ఉంటారని, ఈఎస్ఐ, పీఎఫ్ వంటి కనీస సౌకర్యాలు పొందలేని పరిస్థితి భవిష్యత్‌లో రాబోతోందని ఈ నూతన కార్మిక చట్టాల ద్వారా వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు.యూనియన్లను ఏర్పాటు చేసుకునే హక్కును సైతం కోల్పోతారని అన్నారు.కార్మికుల హక్కుల కోసం అన్ని సంఘాలు ఏకమై కేంద్రంపై పోరాడుదామని పిలుపునిచ్చారు.రైతు ఉద్యమమే స్ఫూర్తిగా కార్మికులందరం ఉద్యమిద్దామని సూచించారు.కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలు నశించాలని, జాతీయ సార్వత్రిక సమ్మెకు బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తోందని తెలిపారు.4 నూతన కార్మిక చట్టాలను రద్దు చేయాలని 29 పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించాలి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ టి యు హనుమకొండ జిల్లా కన్వీనర్ నాయిని రవి, మా తెలంగాణ ఆటో యూనియన్ అధ్యక్షులు ఈసంపల్లి సంజీవ శ్రీధర్ రెడ్డి బాబు, ప్రతాపరుద్ర ఆటో యూనియన్ నరహరి సాంబయ్య, యూనియన్ నాయకులు చిలువేరు బిక్షపతి, రఘుపతి రెడ్డి, నారాయణగిరి, రాజు సిద్ధిక్ , పెయింటర్ అసోసియేషన్ అధ్యక్షులు రాజారపు రాజు, నాయకులు కార్మిక నాయకులు తిరుపతి సాంబయ్య, చారి, చిరు వ్యాపారుల సంఘం అధ్యక్షులు ఎండి ఇస్మాయిల్ హమాలి సంఘ నాయకులు విజయ్ తదితర సంఘాల నాయకులు అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే నాగరాజు







**హన్మకొండ ప్రతినిధి, ఫిబ్రవరి 12,తరంగాలు :** హన్మకొండ జిల్లా మడికొండలోని రెడ్డి కన్వెన్షన్ హాల్‌లో మిత్రులు, కాంగ్రెస్ నాయకులు కట్కూరి స్వామి కుమారుడు కట్కూరి పృథ్వీ – ప్రణతి ల వివాహ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ శుభకార్యానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు, జిల్లా యూత్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ, “కట్కూరి స్వామి నేను ఒక తల్లి కడుపున పుట్టకపోయినా అన్నదమ్ముల్లా ఎంతో సన్నిహితంగా ఉంటాము. వారి కుటుంబంలో జరుగుతున్న ఈ శుభకార్యానికి హాజరుకావడం ఆనందంగా ఉంది. ఈ వివాహానికి విచ్చేసిన ప్రతి ఒక్కరూ నూతన వధూవరులను నిండు మనసుతో ఆశీర్వదించాలని కోరుకుంటున్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ అధికార ప్రతినిధి నిమ్మాని శేఖర్ రావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

# చిన్నారుల సమాచారం ఇవ్వండి







**వరంగల్ ప్రతినిధి, ఫిబ్రవరి 12,తరంగాలు :** గత నెల జనవరి మాసంలో కాజీపేట పోలీస్ స్టేషన్ పరిధిలో రైల్వే స్టేషన్ పరిసరాల్లో చిన్నారులను అపహరించి విక్రయాలకు పాల్పడుతున్న ముఠాను టాస్క్‌ఫోర్స్, కాజీపేట పోలీసులు సంయుక్తం అరెస్టు చేసి నిందితుల నుండి అపహరణకు గురైన చిన్నారులను రక్షించడం జరిగింది. రక్షించబడిన కొందరు చిన్నారులను వారి తల్లిదండ్రులను గుర్తించి అప్పగించడమైనది. అపరహణకు గురై రక్షించబడిన పై ఫోటోలోని మరో ముగ్గురు చిన్నారులు ప్రస్తుతం శిశు సంక్షేమ శాఖ సంరక్షణలో వున్నారు. నిందితులు ఇచ్చిన సమాచారంతో ఫోటోలోని చిన్నారులలో ఒకరైన 6 సంవత్సరాల వయస్సు బాబు 2023, అక్టోబర్ నెలలో కాజీపేట రైల్వే స్టేషన్ ప్లాట్ ఫారం నుండి నిందితులు అపహరించినట్లుగా వెల్లడించారు. మరో ఏడు మాసాల పాపను 2025, ఆక్టోబర్ లో మంచిర్యాల రైల్వే స్టేషన్ పరిసరాల నుండి, అలాగే మరో 5మాసాల పాపను నిందితులు రామగుండం రైల్వే స్టేషన్ పరిసరాల నుండి అపరిహరించినట్లుగా పోలీసుల విచారణలో తెలియజేసారు. ఈ ముగ్గురు చిన్నారులను ఎవరైన గుర్తించిట్లుయితే కాజీపేట్ పోలీస్ స్టేషన్ ఇన్స్‌స్పెక్టర్ సుధాకర్ రెడ్డి, సెల్ నంబర్ 8712685122 సంప్రదించి, తగిన రుజువులు చూపించిన రక్తసంబంధీకులకు చిన్నారులను అప్పగించబడుతుందని కాజీపేట ఇన్స్‌స్పెక్టర్ తెలియజేశారు.